# Pattu Jyothi

# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 17, Issue No. 10 | E-mail : pattujyothi67@yahoo.com | May 2015

Postal Regn. No.H/SD/297/15-18 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa


## తొలిపలుకు

ఈ యాంత్రిక యుగంలో 'మార్పు' అనేది సర్వ సాధారణమై పోయింది. ఆ మార్పు కూడా ఎంతో వేగవంతంగా జరిగిపోతుంది. ఈ మార్పులు మన సంస్కృతీ సంప్రదాయలకు గొడ్డలి పెట్టుగా మారుతుండటమే ఆందోళన కలిగిస్తోంది. తినే తిండి దగ్గర్నుంచి కట్టుకునే బట్టల వరకు పాశ్చాత్య సంస్కృతీ ప్రభావంలో కొట్టుకుపోతుంది. మన సమాజం, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, కొన్నేళ్ళ తర్వాత మనకు మనమే 'మనమెవరం!' అని ప్రశ్నించుకోవలసి వస్తుందన్నది నిజం. ఉదాహరణకు లక్ష్మీ స్వరూపులుగా గోచరించే మన అమ్మాయిలలో ఎంత మంది ఇవాల మన సంప్రదాయ దుస్తులైన పరికిణీ ఓణీలలో కనిపిస్తున్నారు? ఇక, అబ్బాయిల దగ్గర పంచెకట్టు మాట ఎత్తితే, 'అదేమిటి?' అన్న ప్రశ్న ఎదురయ్యే దుస్థితేగా నేటి స్థితి!

బస్టాండులో ఓ బిడ్డ నిబడివుండగా, అక్కడ నిలుచున్న ఇద్దరిలో ఒకరు, ఆ బిడ్డని చూస్తూ, ఇంకొకరితో "ఛ! లోకం మరీ చెడిపోతుంది. నేను అరగంట నుంచి చూస్తున్నా, అక్కడ నిలబడ్డది ఆడా? మగా? అని తెలిసిచావడం లేదు, ఏం డ్రస్సులో, ఏం పాడో... అయినా ఇదేం మాయదారి ఫ్యాషన్లు? అంటూ గొణిగాడు.

అతడి గొణుగుడును అడ్డుకున్న అవతలి వ్యక్తి, "అది అమ్మాయే" అని జవాబివ్వడం జరిగింది.

"అరే. సారీ! నేనేదో నోటితుత్తరతో వాగాను. మీరు ఆ అమ్మాయికి ఫాదరా?"

"కాదు. మధర్!"

ఇది నేటి పరి(దు)స్థితి! వేష భాషల నుంచి సంబంధ భాంధవ్యాల వరకు అన్నీ కలుషితమై పోతుఆ్యఇ. కళ్ళు తెరుద్దాం. కాపాడుకుందాం.

**– మీ అల్లంశెట్టి కేశవరావు, ప్రధాన సంపాదకులు**

## హైదరాద్ పట్టుసాలీ సంక్షేమ సంఘం

తే 24/05/2015 ది న హైదరాబాద్ సంఘ శాఖ యొక్క కార్య నిర్వాహక సమావేశం శ్రీ మాడుగుల హరి గారి ఆద్వర్యంలో హోటల్ పార్కలెన్ నందు సంఘ అధ్యక్షులు శ్రీ జల్లెపల్లి మురళీధరరావు గారి అధ్యక్షతన జరిగినిది. ఈ సమావేశమునకు హాజరైన సభ్యులందరూ హైదరాబాదు శాఖ యొక్క సర్వ సభ్య సమావేశమును అఖిల భారత సంఘ సర్వ సభ్య సమావేశమును నిర్వహించవలెనని సూచనను చేసిరి, ఈ విశయము పై తదుపరి సమావేశంలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకొనెదమని అధ్యక్షులు తెలిపిరి సంఘ కార్యదర్శి శ్రీ అల్లంశెట్టి కేశవరావు హైదరాబాద్ శాఖ యొక్క కార్యకలాపాలను ,ఆర్దికపరిస్దితిని వివరిస్తూ ఉపకారవేతనముల కొరకు దారఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటనను ఈ పత్రిక ద్వారా ఇస్తున్నామని మరియు మన సంఘములన్నీయూ వారి గ్రామములోని పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు అందరూ పాల్గోనేటట్లు చేయవలెనని, సూచన చేసిరి, మరియు పట్టజ్యోతి పత్రికను మరింత సమర్దవంతముగా నడుపుటకు మన సంఘ శాఖల యొక్క సభ్యులందరూ వారు చేస్తున్న కార్యకలపాలన వివరములను పంపవలేయనని మనవి చేసిరి శ్రీపాలిశెట్టి హేమశేఖర్ గారి ముగింపు దాన్యవాదల తీర్మానములతో సమావేశం ముగిసినది.

**– మాడుగుల హరి, కోశాధికారి..**

## ఏకశిలపై వెలసిన శ్రీ సీతారామలక్ష్మణులు – హనుమంతుడు లేని రామాలయం – ఒంటిమిట్ట దేవస్థానం విశిష్టత

విజయనగర రాజుల కళావైభవానికి ప్రతీకగా నిలుస్తూ ఎన్నో విశిష్టతలను సంతరించుకున్మ పురాతన ఆధ్యాత్మిక క్షేత్రం ఒంటిమిట్ట రామాలయం. కడప జిల్లాలో కొలువుదీరిన ఈ కోదండ రామాలయం హంపి ప్రాంత శిల్పకళతో అలరారుతోంది. సువిశాల ప్రాంగణం,మూడు ఎత్తయిన గోపురాలు, 160 అడుగుల

గాలిగోపురం ,32 స్తంభాల ముఖమండలం, ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణులు ఇక్కడి ప్రత్యేకతలు. రామభక్తాగ్రేసరుడైన హనుమంతుడి విగ్రహం మాత్రం ఇక్కడ లేక పోవడం విశేషం. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా శ్రీరామనవమి ఉత్సవాలను ఒంటిమిట్ట ఆలయంలో నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వయంగా పట్టువస్త్రాలను ఇక్కడ సమర్పిస్తారు దేశంలో మిగతా రామాలయాకు భిన్నంగా నవమి నాడు అక్కడ శ్రీరామ జయంతిని నిర్వహిస్తారు. పున్నమి రోజు రాత్రి జరిగే స్వామి వారి కల్యాణోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తలంబ్రాలను సమర్పిస్తారు.

**ఆలయ చరిత్ర:**

బుక్కరాయల కాలంలో 1356 లో ఒంటిమిట్ట వద్ద తుంగభద్ర నదీ తీరాన శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్ఠించినట్టు శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడి శిల్పసంపద 11వ శతాబ్దం నాటి కళాకృతులను పోలి ఉంటుంది. ఆలయగోపుర నిర్మాణం చోళరాజుల సాంప్రదాయాలకు దర్పణం పడుతుంది. ఆలయంలో రెండు శాసనాలు 16 వ శతాబ్దం నాటి విజయనగర ప్రభువులు సదాశివరాయలు వేయించినట్లు తెలుస్తోంది. ఈ ఆలయ విశిష్టతను చాటే చారిత్రక కథనాలెన్నో ప్రచారంలో ఉన్నాయి. త్రేతాయుగంలో సీతారములు ఈ ప్రాంతంలో సంచరించారని పెద్దలు చెబుతుంటారు. ఆ సమయంలో ఈ ప్రాంతంలో ఒంటోడు, మిట్టోడు అనే ఇద్దరు అన్నదమ్ములు దారిదోపిడీలకు పాల్పడేవారు. ఒకరోజు ఈ ఇద్దరు తనకు తారసపడగా బాటసారులను దోచుకోవడం, హత్యలు చేయడం మహాపాపం గనుక ఆ అకృత్యాలకు స్వస్తి చెప్పాల్సిందిగా రాములవారు హితబోధ చేశారు. శ్రీరాముడి ఉపదేశంతో దోపిడీలకు స్వస్తి పలికిన ఒంటోడు, మిట్టోడు ఈ ప్రాంతంలో కోదండ రామాలయం నిర్మించారు. కాలగతిలో ఈ ప్రాంతం ఆ సోదరుల పేరిట 'ఒంటిమిట్ట'గా మారిందని చారిత్రక కథనం.

**జాంబవంతుడు నిద్రించిన శిల :**

ఒంటిమట్ట ఆలయానికి సంబంధించి మరో కథనం కూడా ప్రచారంలో ఉంది. రావణాసురుడు సీతమ్మవారిని అపహరించిన తర్వాత ఆమె కోసం అన్వేషిస్తున్న జాంబవంతుడు ఈ ప్రాంతంలో రాత్రివేళ ఓ శిలపై నిద్రించాడట. మరుసటి రోజు ఉదయం లేచి చూసిన అతడికి ఆ శిలపై సీతారామలక్ష్మణుల రూపాలు కనిపించాయట. ఆ శిల పై వెలసిన శ్రీసీతారామక్ష్మణులకు విజయనగర ప్రభువులు గడి కట్టించారని పెద్దలు చెబుతుంటారు.

**బిచ్చమెత్తుకుని ఆలయ నిర్మాణం :**

భద్రాచలంలో కంచర్ల గోపన్న (రామదాసు) రాముడికి ఆలయాన్ని నిర్మించినట్లే ఒంటి మిట్టలో కోదండ రామాలయం రూపుదాల్చేందుకు వావికొలను సుబ్బారావు అనే వ్యక్తి దీక్ష వహించి చరిత్రలో నిలిచిపోయారు. జమ్మలమడుగులో రెవెన్యూ శాఖలో పనిచేసిన సుబ్బారావు ఒంటిమిట్ట చేరుకుని గోచీ ధరించి , టెంకాయ చిప్ప చేత పట్టుకుని బిచ్చమెత్తుకుని ఆలయం నిర్మించారు. కోట్ల విలువచేసే భూములు , బంగారు, వెండి ఆభరాలను , ఇతర స్థిరచరాస్తులను ఆలయ నిర్మాణానికి వెచ్చించారు.

అరణ్యవాస సమయంలో శ్రీ సీతారామలక్ష్మణులు ఈ ప్రాంతంలో సంచరించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఆ సమయంలో సీతమ్మతల్లి ఇక్కడి పశుపక్ష్యాదులకు తాగేందుకు నీరు ఎక్కడ నుంచి వస్తుందని రాములోరిని అడగ్గా వెంటనే స్వామివారు బాణం వేయగా నీరుపడిన ప్రాంతం కాలక్రమంలో రామతీర్థంగా , లక్ష్మణుడు బాణం వేయగా నీరు పడ్డ ప్రాంతం లక్ష్మణతీర్థంగా పేరుగాంచాయి.

ఎంతోమంది మహానుభావులు ఒంటిమిట్ట కోదండరాముని దర్శించి పునీతులయ్యారు. వీరిలో బమ్మెర పోతనామాత్యులు ప్రసిద్దులు. పోతన ఒంటిమిట్టవాసిగా ప్రసిద్ధికెక్కారు. పోతన ఒంటిమిట్టలో ఉంటూ మహాభాగవతం రచించి రామునికే అంకితమిచ్చారు. గజేంద్రమోక్షం రచించే సమయంలో అలవైకుంఠపురి అనే పద్యంలో కొన్ని చరణాలు గుర్తుకు రాక పోతన నిలపివేయగా రామచంద్రుడే స్వయంగా ఆ పద్యాలను పూర్తిచేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. అదే విధంగా తాళ్లపాక అన్నమాచార్యులు స్వామి, భక్తులు , నిత్యం ఒంటిమిట్ట కోదండరాముని దర్శించుకుని తన గానమృతంతో స్వామిని వేనోళ్ల కీర్తించేవాడు. అలాగే ఇనాంబేగ్ అనే నవాబు స్వామిని అభిషేకం కోసం ఆలయంలో బావి తవ్వించారు. భిన్నత్వంలో ఏకత్వానికి తార్కాణంగా నిలిచిన బావిని నేటికీ మనం ఇక్కడ చూడవచ్చు. అదే విధంగా భవనాసి మాల ఓబన్న అనే భక్తుడు స్వామివారిని దర్శించి పునీతుడయ్యారు.

**– VAK సౌజన్యంతో**

## ALLAMSETTI PAPARAO CHARTIABLE TRUST-HYDERABABAD-APPLICATIONS ARE INVITED FOR SCHOLARSHIPS

We are inviting the applications for Scholarships for the Year 2015-16 from the poor and meritorious students. Students studying from 6th Standard to Degree /Diploma/ Post-graduate are eligible for scholarships. The Application Shall be in the following format : Name of the student Fathers name, permanent Address, Present Address, Studying Class percentage of Marks obtained, Bank Account details etc., and the application should be recommended By the Local Pattusali Sangham President/Secretary. The Marks Memo and the income Certificate should be enclosed along with the application. The application can be sent on or before 31/08/2015 to Allamsetti Papa Rao Charitable Trust, G-4 Diamond Towers, S.D Road, Secunderabad-500003

**- Allamsetti Kesava Rao, Managing Trustee**

## THREE VALUABLE THINGS

**Three tings to respect -** old age, religion and law.
**Three things to love -** Purity, honesty and hard work, **Three things to admit -** beauty, intelligence and character, **Three things to avoid -** smoking, drinking and gambling, **Three things to control –** tongue, temper and temptation, **Three things to maintain –** promise, friendship and affection, **Three things in life that Makes a successful person –** hard work, sincerity and happiness, **Three things in life that cannot be taken back –** Time, word and opportunity
**Three things in life that makes person unsuccessful -** greed, anger and hatred

**-CA. A. KESAVARAO**

## Hail the Coconut She!!...

What is the greatness of a Coconut shell which is devoid of water, sweet coconut? Hpw can it perform service to God???

To answer this question, I remember a sloka and an incident...

Once Sage Narada came down to Bhulokam on a pilgrimage. He finds a human skull.
On the skull is written these words...

**Janmaprabhruthi Daaridriyam Shatavarshani Jeevitham**
**Nadi theerecha Maranam Kinchidbhogam Bhavishyathi!!!**

The meaning is ".... Poverty since birth, 100 years life, death on the riverside and some joy after death...."

Narada mocks at the writings on the skull. How can a skull have joy after death?? This is definitely a manufacturing defect. He takes the skull to BrahmaLoka to show the Creator the mistake.

He keeps the skull on the Brahma Peetham arid asks Briihina to read the writings.

Brahma is surprised at these developments. He asks Narada the reason for his doubts.

"You have written that the skull will have some happiness after death. How can a skull have joy after death?? Answer me. "

"Look, first of all the Human skull should not be touched by a saint like you - you not only touched it but brought it to Brahma Loka and kept it on the throne. I had to push it down. Do these actions answer your question?"

"Is this skull capable of having joy? Can it recognize it?"

**"Sarvasya Gathrasya Shiram Pradhanam"** If the Head experiences anything the whole body experiences it...

Similar is that of the Coconut shell.

I have been carrying this dry coconut shell. It is earning thousands of rupees for my Swarm's service.
Are you all looking at it with affection and devotion or not?? Is it not standing at the Lotus feet Lord Rama?

If all these are not the results of the good deeds in the earlier births, then what are??

My right hand Venkata Subba Rao brought me five to six such dry coconut shells. Few of them broke. Our people used one or two for Tamarind chatni. This one has been the luckiest. It is getting the great service of Devotees like you and is at the service of Sri Rama.

Date of Publishing : 06-05-15
Date of Posting : 07-05-15

Sri Sri Sri Vasudasa or Sri Vavaiii Kolanu Subba Rao being called as Andhra Valmiki, who has written Srirnadandhra Valmiki Ramayana, Srikrishna Leelamrutha has documented his feelings and experiences during the travel for collecting donations for renovation of Sri Kodanda Rama Temple at Vontimitta. The Coconut Shell is hailed for its sendee to Lord Rama. We at VAK are inspired by such a great effort to glorify even the coconut shell and through it to make devotees from all over Andhra Pradesh to participate in the revival of an ancient temple. What a movement it was?


Lakhs of devotees stood for the revival of the Vontimitta Temple. When there was no social Media. Television or Watsupp or facebook or cell phone.

When we have all these Technologies, we should have a greater and larger movement.

Whatever be the difficulties in running the Temple, if the Devotees stand united, any problem can be solved is the message of the Coconut shell Shatakam. Hail the Coconut Shell..

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-18** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222